క్లుప్తంగా

రెండో సారి జగనన్న సీఎం అవుతారు

– ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : పేద, మధ్య తరగతి వర్గాలకు చెందిన మహిళల అండతోనే జగనన్న రెండో సారి ముఖ్యమంత్రి అవుతారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక రామేశ్వరం ఎస్‌పీసీఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాదరెడ్డి, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐదేళ్లుగా ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల అమలు ప్రభావం కారణంగా రెండో మారు మళ్లీ జగన్‌ను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని మహిళలంతా ఎదురు చూస్తున్నార న్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు ఓటు హక్కును వినియోగించుకున్నారని, వారంతా వైఎస్సార్ కాంగ్రెస్‌కే ఓటు వేసి ఉంటారన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

సోమవారం పలు పోలింగ్ కేంద్రాలను ఎమ్మెల్యే పరిశీలించారు. మండలంలోని కామనూరులోని పోలింగ్ కేంద్రం, ప్రొద్దుటూరు మున్సిపాలిటీలోని వైవీఎస్ మున్సిపల్ బాలికల హైస్కూల్, అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్, వసంత పేట మున్సిపల్ హైస్కూల్, రమణమహర్షి హైస్కూల్ తదితర పోలింగ్ కేంద్రాలను సందర్శించారు.

ఓటేసిన నాయకులు

జమ్మలమడుగు : శాసనసభ్యుడు డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి ఎర్రగుంట్ల మండలం నిడుజివ్వి గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి పెద్దముడియం మండలం గుల్లకుంట గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. బీజేపీ అభ్యర్థి సి.ఆదినారాయణరెడ్డి స్వగ్రామమైన దేవగుడిలో, టీడీపీ ఎంపీ అభ్యర్థి సి.భూపేష్‌రెడ్డి దేవగుడి గ్రామంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎంపీ

పట్టణంలోని పతంగేరామన్నరావు ఉన్నత పాఠశాల, జూనియర్ కాలేజీలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పరిశీలించారు. అదే విధంగా ఎత్తపువారి కాలనీ, ఎస్సీ కాలనీ, గొరిగేనూరు తదితర ప్రాంతాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. టీడీపీ ఎంపీ అభ్యర్థి భూపేష్‌రెడ్డి పట్టణంలోని నాగులకట్ట, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదినారాయణరెడ్డి బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించారు.

కామనూరులో స్వేచ్ఛగా పోలింగ్



కామనూరులో ఏజెంట్‌గా కూర్చునేందుకు సంతకం చేస్తున్న రాచమల్లు రమాదేవి

ప్రొద్దుటూరు : టీడీపీ అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి స్వగ్రామమైన కామనూరులో తొలిసారి స్వేచ్ఛగా ఎన్నికల పోలింగ్ నిర్వహించారు. గ్రామ పంచాయతీకి సంబంధించి కామనూరు, రాధానగర్, నక్కలదిన్నె గ్రామాల్లో పోలింగ్ బూత్‌లు ఉన్నాయి. అయితే వరద వర్గీయులు ఏనాడు సాధారణ పోలింగ్ జరపలేదు. దీంతో ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోలేకపోయారు. సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సతీమణి రాచమల్లు రమాదేవి కామనూరు పోలింగ్‌స్టేషన్‌లో ఏజెంట్‌గా కూర్చున్నారు. దీంతో యథావిధిగా పోలింగ్ జరిగింది. కామనూరు పోలింగ్ స్టేషన్‌లో 1,000 ఓట్లకు 913 ఓట్లు పోలయ్యాయి.

విదేశాల నుంచి వచ్చి.. ఓటు వేసి..

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణంలోని 11వ వార్డుకు చెందిన షేక్ సద్దాం హుస్సేన్ మెక్సికో దేశంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నారు. ఆ దేశం గ్రీన్ కార్డు కల్గిన వ్యక్తి కూడా. ఇతను తన ఓటు హక్కును వినియోగించుకోవాలని మెక్సికో నుంచి వచ్చి ఓటు వేశారు. అలాగే ఎర్రగుంట్ల పట్టణానికి చెందిన ఎర్రంరెడ్డి శ్రీసాయినిత్యరెడ్డి ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో పీజీ కోర్సు చేస్తున్నారు. ఎర్రగుంట్లకు వచ్చి ఓటు వేశారు.



రాజుపాళెం మండలం వెల్లాల గ్రామంలో పోలింగ్ కేంద్రం వద్ద...



ఎర్రగుంట్ల మండలం పోట్లదుర్తి గ్రామంలో ఉదయాన్నే...



రాజుపాళెం మండలం పర్లపాడులో ఓటు వేసేందుకు వస్తున్న దివ్యాంగుడు

ఓటెత్తిన చైతన్యం

- ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు
- ఉదయం నుంచే ఓటర్ల బారులు
- ఉత్సాహంగా తరలివచ్చిన యువత
- అక్కడక్కడా చెదురుమదురు ఘటనలు

ప్రజా చైతన్యం వెల్లివిరిసింది. సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ ముగిసింది. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. మహిళలు, వృద్ధులు, యువ ఓటర్లు పోటెత్తారు. కొత్తగా ఓటు హక్కు నమోదు చేసుకున్న వారు ఉత్సాహంగా కదిలొచ్చారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకుని ఆనంద భరితులయ్యారు. పట్టణ ప్రాంతాల కన్నా గ్రామాల్లో ఓటేసేందుకు ముందుండటం విశేషం. కొన్ని కేంద్రాల్లో భారీ క్యూలు ఉండటంతో.. ఓటు వేసేందుకు గంటల కొద్దీ సమయం పట్టింది. వృద్ధులు, దివ్యాంగుల సౌకర్యార్థం వీల్‌చైర్లు తదితర సదుపాయాలు కల్పించారు. అక్కడక్కడా కొన్ని ఘటనలు చోటు చేసుకున్నా పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. సాయంత్రం ఆరు గంటల వరకు క్యూలో ఉన్న ప్రతి ఒక్కరికీ అధికారులు ఓటు వేసేందుకు అనుమతిచ్చారు.



కొండాపురం మండలం తాళ్లప్రొద్దుటూరులో పోలింగ్ కేంద్రం వద్ద క్యూలో భారీగా ఉన్న ఓటర్లు



ఓటు వేసేందుకు దివ్యాంగుడిని పోలింగ్ కేంద్రానికి ఎత్తుకుని వస్తున్న దృశ్యం



ఓటు హక్కు వినియోగించుకున్న న్యాయవాది కృష్ణారెడ్డి (94 ఏళ్లు)

ప్రొద్దుటూరు : ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలో సోమవారం ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. 268 పోలింగ్‌స్టేషన్ల పరిధిలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. చౌడూరు, శంకరాపురం, అమృతానగర్, కొర్రపాడు హైస్కూల్ పోలింగ్ స్టేషన్స్‌లో ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ రాత్రి 7 గంటల వరకు సాగింది. నియోజకవర్గంలో మొత్తం 2,47,966 ఓట్లు ఉన్నాయి. ప్రొద్దుటూరు మున్సిపాలిటీకి సంబంధించి 141, మండలంలో 94, రాజుపాళెం మండలంలో 33 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా మహిళల కోసం మున్సిపాలిటీ పరిధిలోని 173వ పోలింగ్‌స్టేషన్, రాజుపాళెంలో 15వ పోలింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో మహిళలు హాజరై తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వృద్ధులు ఎక్కువ శాతం ఓటింగ్‌కు హాజరయ్యారు. వసంతపేట మున్సిపల్ హైస్కూల్, వైవీఎస్ మున్సిపల్ బాలికల హైస్కూల్, పెన్నానగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉదయాన్నే పెద్ద సంఖ్యలో ఓటర్లు బారులు దీరారు. ఈఆర్‌ఓ కౌసర్‌బాను ఆధ్వర్యంలో పటిష్టంగా బందోబస్తు నిర్వహించి ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించారు.

రాజుపాళెం మండలంలో..

రాజుపాళెం : రాజుపాళెం మండలంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండల వ్యాప్తంగా 33 పోలింగ్ కేంద్రాల్లో 90.91 శాతం పోలింగ్ నమోదైంది. మండల వ్యాప్తంగా 25,146 ఓట్లు ఉండగా 22,859 ఓట్లు పోల్ అయ్యాయి. ఒక డీఎస్పీ, ఇద్దరు సీఐలు, నలురుగు ఎస్‌ఐలు, వంద మంది పోలీసు సిబ్బందితో మండలంలోని పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. సోమాపురంలో పోలింగ్ కేంద్రాన్ని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలించారు. ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి అన్న కుమారుడు రాచమల్లు రాఘవేంద్రారెడ్డి మండలంలోని పలు గ్రామాలకు వెళ్లి పోలింగ్ సరళిని పరిశీలించారు. హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లు ఓటు వేసేందుకు ఉత్సాహంగా తరలి వచ్చారు. ఉదయం 6.30 గంటల నుంచి ఓటర్లు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాల వద్దకు వచ్చి బారులు తీరారు.



ప్రొద్దుటూరు మండలం కామనూరులో పోలింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి



ఎర్రగుంట్ల మండలం చిలమకూరులో పోలింగ్ కేంద్రం పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి

జమ్మలమడుగులో భారీగా పోలింగ్

జమ్మలమడుగు : జమ్మలమడుగు నియోజకవర్గంలో అత్యధికంగా 78.55 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. సోమవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మొదటి నుంచి కూడా ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు దీరారు. దీంతో ప్రతి గంటకు పోలింగ్ శాతం పెరుగుతూ వచ్చింది. ఉదయం 11 గంటలకు 30.47 శాతం కాగా 1 గంటకు 50.65 శాతం నమోదు అయింది. ఇందులో 57,133 మంది పురుషులు, 65729 మంది స్త్రీలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మూడు గంటలకు 62.21, సాయంత్రం 5 గంటలకు 78.55 శాతం ఓటింగ్ నమోదైంది. ఇంకా పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు బారులు తీరడంతో వారికి ఓటు వేసుకునే అవకాశం కల్పిస్తామని అధికారులు పేర్కొన్నారు.



జమ్మలమడుగులోని వెంకటేశ్వర కాలనీలో ఓటర్ల భారీ క్యూ

ఎర్రగుంట్ల మండలంలో..

ఎర్రగుంట్ల : ఎర్రగుంట్ల మండలం పట్టణ పరిధిలోని సార్వత్రిక ఎన్నికల పోలింగ్ అక్కడక్కడ చెదురుముదురు సంఘటనల మధ్య ప్రశాంతంగా ముగిశాయి. హనుమనుగుత్తి, ఎర్రగుంట్లలలో కొన్ని చోట్ల ఈవీఎంలు మొరాయించిన వెంటనే సరి చేసి ఓటింగ్ ప్రక్రియను కొనసాగించారు.

బారులు దీరిన ఓటర్లు

మండల పరిధిలోని అన్ని గ్రామాలలో పట్టణంలో ఓటర్లు ఉదయం నుంచి బారులు దీరారు. ఎర్రగుంట్ల, పోట్లదుర్తి, చిలంకూరు, కలమల్ల, ఆర్టీపీపీ, ఇల్లూరు, చిన్నదండ్లూరు పెద్దనపాడు, వై కోడూరు, తిప్పలూరు, హనుమనుగుత్తి, పి.వెంకటాపురం, మాలెపాడు, తుమ్మలపల్లి, చిర్రాజుపల్లి, సున్నపురాళ్లపల్లి, నిడిజివ్వి, వలసపల్లె, కదిరివారిపల్లి, గ్రామాలలో ఓటర్లు బారులు దీరారు. సాయంత్రం వరకు ఓటర్లు క్యూలైన్‌లో నిలుచొని, వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు. పట్టణంలోని ఉర్దు పాఠశాలలోని పోలింగ్ కేంద్రంలో సాక్షి మీడియా గ్రూప్ ఫైనాన్స్ డైరెక్టర్ ఎర్రంరెడ్డి ఈశ్వరప్రసాద్‌రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే ఎర్రగుంట్ల మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

పెద్దముడియం మండలంలో..

పెద్దముడియం : మండలంలోని 22 గ్రామ పంచాయతీలలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలో 25074 మంది ఓటర్లకు గాను 34 బూతులు ఉండగా ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకున్నారు. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ స్టేషన్‌ల ముందు ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు బారులు తీరారు. మండలంలోని 10 సమస్యాత్మక గ్రామాల్లో స్వల్ప ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది.

ముద్దనూరు మండలంలో..

ముద్దనూరు : మండల వ్యాప్తంగా సోమవారం జరిగిన సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం నుంచి ప్రారంభమైన పోలింగ్‌లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ముద్దనూరు మండల కేంద్రంలో ఓటింగ్ సమయానికి ముందే ఓటర్లు వరుసలో నిల్చున్నారు. అధిక సంఖ్యలో మహిళలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఏపీసీపీ అధ్యక్షురాలు ముద్దనూరులో జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించారు. ముద్దనూరు మేజర్ పంచాయతీలో 80 శాతం పోలింగ్ నమోదైంది. సీఐ దస్తగిరి మండలంలో పోలింగ్ స్టేషన్‌ల వద్ద బందోబస్తు పర్యవేక్షించారు.

కొండాపురం మండలంలో..

కొండాపురం : మండల వ్యాప్తంగా 84.61 పోలింగ్ నమోదు జరిగినట్లు మండల తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. మండల వ్యప్తంగా 44 పోలింగ్ కేంద్రాల్లో 35022 మంది ఓటర్లు ఉండగా 29632 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. అత్యధికంగా మండలంలోని సిరిగేపల్లె పోలింగ్ కేంద్రం 157లో 95.39 శాతం, అత్యల్పంగా కొండాపురంలోని 196 పోలింగ్ కేంద్రంలో 66.58 శాతం నమోదు అయింది. అలాగే 18 పోలింగ్ కేంద్రాల్లో 90 శాతం పైగా నమోదు జరిగింది.



ఎర్రగుంట్లలో ఓటు హక్కు వినియోగించుకున్న సాక్షి ఫైనాన్స్ డైరెక్టర్ వై.ఈశ్వరప్రసాద్‌రెడ్డి



ఎర్రగుంట్లలో ఓటు హక్కు వినియోగించుకున్న మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి



జమ్మలమడుగు ఎస్సీ కాలనీలో దివ్యాంగురాలిని వీల్‌చైర్‌లో తీసుకొస్తున్న యువకులు



ఎర్రగుంట్ల : పెద్దనపాడులో పోలింగ్ కేంద్రానికి వృద్ధురాలిని తీసుకొని వస్తున్న మనవళ్లు



ఎర్రగుంట్ల మండలం కల్లమల్లలో తనిఖీ చేస్తున్న ఎన్నికల పరిశీలకుడు



ముద్దనూరులో చంటిబిడ్డలతో ఓటు వేయడానికి వచ్చిన మహిళలు



ఎర్రగుంట: వై.కోడూరులో పోలింగ్ నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది



పెద్దముడియం : ఓటు హక్కు వినియోగించుకున్న యువకులు



ప్రొద్దుటూరులోని అనిబిసెంటు మున్సిపల్ హైస్కూల్‌లో..



పెద్దముడియం మండలం పెద్దపసుపుల గ్రామం 29వ పోలింగ్ బూత్ వద్ద..



ప్రొద్దుటూరు మండలం కామనూరులో...


బి. కోడూరు: ప్రభలవీడులో ఓటు వేసేందుకు క్యూలైన్‌లో ఉన్న ఓటర్లు


దువ్వూరు : జిల్లెల్ల గ్రామంలో బారులు తీరిన ఓటర్లు


కలసపాడు జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం వద్ద బారులుదీరిన ఓటర్లు

‘సార్వత్రికం’లో ఓటెత్తిన చైతన్యం

- ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు
- ఉదయం నుంచే బారులు తీరిన ఓటర్ల
- ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు, యువత

ఓటర్ల చైతన్యం వెల్లువెత్తింది.. ప్రజాస్వామ్య స్ఫూర్తి ప్రజ్వరిల్లింది.. పల్లె జనం పోలింగ్ కేంద్రాల వద్ద పోటెత్తింది. మైదుకూరు, బద్వేలు నియోజకవర్గాల్లో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. గ్రామీణ ప్రాంతాల్లో ఉత్సాహంగా పోలింగ్‌లో పాల్గొనగా.. పట్టణ ప్రాంతాల్లో మాత్రం కొంత మందకొడిగానే పోలింగ్ సాగింది. కొన్ని కేంద్రాల్లో భారీ క్యూలు ఉండటంతో.. ఓటు వేసేందుకు గంటల కొద్దీ సమయం పట్టింది. సాయంత్రం ఆరు గంటల వరకు క్యూలో ఉన్న ప్రతి ఒక్కరికీ అధికారులు ఓటు వేసేందుకు అనుమతిచ్చారు. అక్కడక్కడా చెదురుమదురు ఘటనలు మినహా పోలింగ్‌కు పెద్దగా అవాంతరాలేమీ ఎదురుకాలేదు.

పోరుమామిళ్ల : పోరుమామిళ్ల ఉద్దికట్టవీధి వద్ద 52వ బూత్‌లో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి కుటుంబసభ్యులతో కలసి సోమవారం ఓటు హక్కు వినియోగించుకున్నారు. గోవిందరెడ్డి భార్య తులశమ్మ, కుమారులు గోపీనాథ్‌రెడ్డి, ఆదిత్యారెడ్డి, కోడలు సాహితీరెడ్డి ఓటు వేశారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ శివరామకృష్ణ సన్యాసం స్వీకరించి శివరామానంద సరస్వతిగా మారాక మొదటి సారి సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేశారు.

ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే

చాపాడు : మండలంలోని నక్కలదిన్నె గ్రామంలో ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయనతో పాటు కుటుంబ సభ్యులు కూడా నక్కలదిన్నెలోనే ఓటు వేశారు.

పోలింగ్ కేంద్రాల వద్ద డీఎస్పీ పరిశీలన

మండల వ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద మైదుకూరు డీఎస్పీ వెంకటేశులు రూరల్ సీఐ శ్రీనాథరెడ్డి, పోలీసు సిబ్బందితో కలసి పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రతిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారు.

మైదుకూరులో ప్రశాంతంగా పోలింగ్

మైదుకూరు : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా సోమవారం నిర్వహించిన ఎన్నికల పోలింగ్ మైదుకూరు మండలంలో ప్రశాంతంగా జరిగింది. మండలంలోని తువ్వపల్లె పంచాయతీ జాండ్లవరం వీఆర్‌ఓ కాలనీ, పంచాయతీ కేంద్రం ఎస్.ఎర్రబల్లెలో దాదాపు అరగంట సేపు ఈవీఎంలు పనిచేయలేదు. ఇవి మినహా మండలంలో ఎక్కడా చెదురుమదురు ఘటనలు జరుగలేదు. మైదుకూరు పట్టణంలో మూలబాటవీధి పోలింగ్ కేంద్రం, ఎస్.ఎర్రబల్లె పోలింగ్ కేంద్రం వద్దకు ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ వచ్చి పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి మైదుకూరు పట్టణం, మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సరళిని పరిశీలించారు. మైదుకూరు డీఎస్పీ వెంకటేశులు, పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు.

పోలింగ్ ప్రశాంతం

కాశినాయన : మండలంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఉప్పలూరు, రెడ్డికొట్టాల గ్రామాల్లో ఈవీఎంలు మొరాయించాయి. మండలంలో 22,593 మంది ఓటర్లు ఉండగా 18,968 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మండల వ్యాప్తంగా 84 శాతం పోలింగ్ నమోదైందని తహసీల్దారు కృష్ణ తెలిపారు. కొండ్రాజుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని బూత్ నంబర్ 113లో బద్వేల్ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి ఆయన సతీమణి నల్లేరు రామలక్ష్మీదేవి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

బి.కోడూరు మండలంలో..

బి.కోడూరు : మండలంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 22 బూత్‌లు ఉండగా 15,631 మంది ఓటర్లు ఉన్నారు. ఉదయం 7 గంటల నుండి ఓటు వేసేందుకు మహిళలు, యువత క్యూలైన్లలో నిలబడ్డారు. ఓటర్ల కోసం చలువపందిళ్ళు, తాగునీరు ఏర్పాటు చేశారు. మేకవారిపల్లెలోని 137వ బూత్‌లో ఈవీఎం మొరాయించడంతో పోలింగ్ ఆలస్యంగా ప్రారంభమైంది. ప్రభలవీడులో 141వ బూత్‌లో పోలింగ్ మందకొడిగా సాగడంతో రాత్రి 7–30 గంటల వరకు క్యూలైన్లలో నిలబడి ఓటర్లు ఓటు వేశారు. మండలంలో అత్యధికంగా మాధవరాయునిపల్లె గ్రామంలో 91.6 శాతం పోలింగ్ నమోదైంది.

కలసపాడు మండలంలో..

కలసపాడు : సోమవారం మండలంలో జరిగిన సార్వత్రిక ఎన్నిక పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మండలంలో 36 పోలింగ్ కేంద్రాల ఉండగా 25,268 మంది ఓటర్లు ఉన్నారు. సోమవారం ఉదయాన్నే ప్రతి పోలింగ్ కేంద్రం ఓటు వేసేందుకు యువత, వృద్ధులు, మహిళలు బారులుదీరారు. 80 శాతం పోలింగ్ జరిగిందని తహసీల్దారు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్ఐ నాగమురళి ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.

అట్లూరు: అసెంబ్లీతో పాటు పార్లమెంటు ఎన్నికలు ప్రశాంతగా ముగిశాయి. మండల వ్యాప్తంగా 18,899 మంది ఓటర్లు ఉండగా అందులో పురుషులు 9,360. మహిళా ఓటర్లు 9,539 మంది ఉన్నారు. మొత్తం 14,675 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండలంలో 77.65 ఓటు శాతం పోలింగ్ నమోదు అయింది.


అట్లూరు: ఎస్ వెంకటాపురం కాలనీలో బారులు తీరిన ఓటర్లు


ఖాజీపేట: నాగసానిపల్లె పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

వైఎస్సార్‌సీపీ నాయకులపై టీడీపీ నేతల దాడి

బద్వేలు అర్బన్ : నియోజకవర్గంలో సోమవారం జరిగిన ఎన్నికలు చిన్నపాటి చెదురుమొదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 7 గంటలకే ఆయా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరారు. అయితే బద్వేలు, గోపవరం, పోరుమామిళ్ల, బి.కోడూరు, కాశినాయన మండలాల్లోని పలు బూత్‌లలో ఈవీఎంలు కొద్దిసేపు మొరాయించడంతో ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. పట్టణంలోని చిన్నకేశంపల్లెలో ఏర్పాటు చేసిన 179 పోలింగ్ బూత్‌లో టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీ, ఇండిపెండెంట్ అభ్యర్థుల ఏజెంట్లపై దాడికి పాల్పడ్డారు. ఇక్కడ ఏజెంట్లను బయటికి పంపి బూత్‌లో రిగ్గింగ్ చేసేందుకు టీడీపీ నాయకులు చేసిన ఎత్తుగడలను పోలీసుల సహకారంతో వైఎస్సార్‌సీపీ నాయకులు తిప్పికొట్టారు. ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు పలు మండలాల్లో గల బూత్‌లను పరిశీలించి ఓటింగ్ సరళిని తెలుసుకున్నారు.

బద్వేలు పట్టణంలోని ఎస్సీ–1 వసతి గృహంలో ఏర్పాటు చేసిన 241 బూత్‌లో ఎమ్మెల్యే డాక్టర్ సుధ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఆర్‌వోకు ఫిర్యాదు

ఖాజీపేట : ఖాజీపేట బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 190 పోలింగ్ కేంద్రంలో పోలైన ఓట్లపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ఈ పోలింగ్ కేంద్రంలో 625 ఓట్లు ఉన్నాయి. వీటిలో 449 ఓట్లు పోల్ అయినట్లు ఏజెంట్లకు అధికారులు సమాచారమిచ్చారు. అయితే ఈవీఎంలో 472 ఓట్లు నమోదైనట్లు చూపుతుండటంతో వైఎస్సార్ సీపీకి చెందిన ఏజెంట్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. విషయాన్ని ఎమ్మెల్యే అభ్యర్థి శెట్టిపల్లి రఘురామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఆర్‌ఓకు ఫిర్యాదు చేశారు. అధికారులు ఈవీఎంలో నమోదు అయిన ఓట్లు ఓటర్ల స్లిప్స్‌ను కౌంటింగ్ చేశారు. అయినా సమస్య పరిష్కారం కాలేదు. ఇదే విషయంపై టీడీపీ, వైఎస్సార్ సీపీ ఏజెంట్ల మధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగాయి. ఆర్‌ఓ సూచనల మేరకు అక్కడ నుంచి పోలీసులు అందరిని పంపించి వేశారు. ఈవీఎంలకు సీల్ వేసి తరలించారు.


బ్రహ్మంగారిమఠం: నరసన్నపల్లెలో బారులు తీరిన మహిళలు


మైదుకూరులో హెల్ప్ డెస్క్‌ను పరిశీలిస్తున్న సహాయ రిటర్నింగ్ అధికారి నరేంద్రనాథ్ రెడ్డి


చాపాడు: చిన్నగురువలూరు పోలింగ్ కేంద్రం వద్ద డీఎస్పీ పరిశీలన


బద్వేలు అర్బన్: ఓటు వేసేందుకు వీల్ చైర్‌పై వస్తున్న వృద్ధురాలు


మైదుకూరు : ఓటు వేసేందుకు చక్రాల కుర్చీలో భర్తను తీసుకొస్తున్న భార్య


దివ్యాంగ ఓటరుకు సహకరిస్తున్న ఎన్నికల సహాయకులు


పోరుమామిళ్ల: ఓటేసేందుకు వచ్చిన దివ్యాంగుడు


మైదుకూరు: మొదటిసారి ఓటు వినియోగించుకున్న యువతి


కొండ్రాజుపల్లిలో ఓటు వేసిన నల్లేరు విశ్వనాథరెడ్డి దంపతులు


పోరుమామిళ్లలో ఓటేసిన శ్రీశివరామనంద సరస్వతిస్వామి


దువ్వూరు: ఓటు హక్కు వినియోగించుకున్న ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి


దువ్వూరు : పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న శెట్టిపల్లె నాగిరెడ్డి


పోరుమామిళ్ల: నర్సింగుకొట్టాలలో ఓటేసేందుకు క్యూలో ఉన్న ఓటర్లు


మైదుకూరులోని జెడ్పీ హైస్కూల్‌లో బారులు తీరిన ముస్లిం మహిళలు


బ్రహ్మంగారిమఠం: మల్లేపల్లె పోలింగ్ కేంద్రంలో బారులు తీరిన యువకులు


కాశినాయన: ఆకులనారాయణపల్లెలో ఓటు వేసేందుకు బారులు తీరిన ఓటర్లు


మైదుకూరు హైస్కూల్‌లో భారీ సంఖ్యలో వచ్చిన ఓటర్లు


ఖాజీపేట: సర్వర్‌ఖాన్‌పేటలోని పోలింగ్ కేంద్రంలో బారులు తీరిన ఓటర్లు


చాపాడు: నక్కలదిన్నెలో పోలింగ్ కేంద్రం నిలిచి ఉన్న ఓటర్లు


చాపాడు: అనంతపురంలో పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ప్రజలు


దువ్వూరు: నేలటూరు గ్రామంలో..


ఖాజీపేట: పుల్లూరులో బారులు తీరిన పురుషులు